

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## స్వర్ణాలఘాట్ ఇక ఓ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం



**నెల్లూరురూరల్, అక్టోబరు15 ప్రభాతవార్త** రూరల్ పరిధిలో స్వర్ణాల చెరువులో నూతనంగా నిర్మించనున్న ఘాట్ ఒక ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం కాగలదని స్థానిక ఎమ్మెల్యే కోటంరెడి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఘాట్‌ను రూ.15.2కోట్ల అంచనాలతో సింహపురికే తలమానికంగా నిర్మిస్తున్నామమని వివరించారు. శనివారం ఇరుగాళమ్మ గుడి వద్ద స్వర్ణాల చెరువులో ఏర్పాటు చేయనున్న ఘాట్ పనులకు వైకాపా కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నుడా చైర్మెన్ ముక్కాల ద్వారకానాథ్, మేయర్ పోట్లూరు స్రవంతి తదితరులతో కలసి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణేష్ ఘాట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రూ.15.2 కోట్ల నిధులు మంజూరు చేశారంటూ ధన్యవాదాలు తెలిపారు. మంజూరయిన నిధులతో అత్యంత సుందరమైన ఘాట్‌ను నిర్మిస్తామన్నారు. ఆధ్యాత్మికత ఉట్టి పడడంతో పాటూ పర్యాటక కేంద్రంగా ఘాట్‌ను తీర్చిదిద్దుతామన్నారు. గణేష్ ఉత్సవ కమిటితో పాటూ అందరి సలహాలు, సంప్రదింపులతో నాణ్యతాబద్దంగా గణేష్ నిమ్మజ్జనోత్సవ ఘాట్‌ను ఆధ్యాతి ౖమకత ఉట్టిపడేలా తీరి ౖచదిద్దుతామని హామి ఇచ్చారు. నగరాభివృద్ధికి గతంలో ఎంతో మంది కృషి చేసిన నేపథ్యంలో ప్రస్తుతం తనవంతు సేవ చేయాల్సి రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఘాట్‌ను అన్ని హంగులతో నిర్మించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో విజయడెయిరీ చైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర పార్టీ అద్యక్షులు తాటి వెంకటేశ్వరరావు, స్థానిక కార్పోరేటర్ విజయలక్ష్మి, వైకాపా నాయకులు మిద్దె మురళీకృష్ణయాదవ్ తదితర కార్పోరేటర్లు, అధికారులు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## చేతుల పరిశుభ్రతతో అనేక వ్యాధులు దూరం



**కోవూరు,అక్టోబర్ 15 ప్రభాతవార్త :** చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన అనేక వ్యాధులను దూరం చేయవచ్చని జిల్లా పరిషత్ సీఈవో బి. చిరంజీవి తెలిపారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం ఆయన గ్లోబల్ హ్యాండ్ వాష్‌డే సందర్భంగా విద్యార్థులకు చేతులు ఏ విధంగా శుభ్రం చేసుకోవాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవడం వలన అనేక రకాల వ్యాధులు సోకవన్నారు. కేవలం అపరిశుభ్ర వాతావరణం కారణంగా అనేక మంది మృత్యువాత పడుతున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ చేతుల శుభ్రత యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవడమే కాకుండా ఇతరులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవికరాణి, పీఈటీ వెంకటసుబ్బమ్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## మంత్రి కాకాణికి ఘన స్వాగతం

**నెల్లూరురూరల్, అక్టోబరు15 ప్రభాతవార్త** ఆస్ట్రేలియా పర్యటన ముగించుకుని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డికి శనివారం వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని కాకాణిని అభినందించారు. నెల్లూరురూరల్ నియోజకవర్గం నుండి భారీగా నాయకులు, కార్యకర్తలు వెంకటాచలం టోల్‌ప్లాజా వద్దకు చేరుకుని కార్ల ప్రదర్శన నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితర రూరల్ ముఖ్యనాయకులు కాకాణిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ విజయరావు మంత్రి కాకాణిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం మంత్రి తన క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షించారు.

## రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైన డాక్టర్ కిషోర్స్‌రత్నం విద్యార్థి



**నెలూ్లరు,అక్టోబరు15 ప్రభాతవార్త-విద్య** నవంబరు 27నుండి 31వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రోలర్‌స్కేటింగ్ పోటీలకు నగరంలోని స్థానిక డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న ఎస్.సాయి మన్విత్ ఎంపికై ప్రతిభ కనపరిచాడు. ఈ సందర్భంగా సాయి మన్విత్ ను విద్యాసంస్థల జిఎం రామూర్తి నాయుడు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రోలర్‌స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ఇండియా ఆద్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో 7నుండి 9 సంవత్సరాలు వయస్సు కలిగిన రింక్, ఈవెంట్ బాలుర విభాగంలో తమ విద్యార్థి స్వర్ణపతకాన్ని సాదించటం జరిగిందని ఇది తమ కెంతో సంతోషదాయకమన్నారు. జిల్లాస్థాయి పోటీల్లో స్వర్ణపతకం సాదించిన సాయి రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా విజేతగా నిలువాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాస్థాయి పోటీల్లో తమ విద్యార్థి స్వర్ణపతకం సాధిచంటం పట్ల విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్‌లు హర్షం వ్యక్తంచేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ మేనేజర్ అజయ్‌సింగ్, ప్రిన్సిపాల్ జాస్మిన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 27న జిల్లాకు ముఖ్యమంత్రి రాక

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 15 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఈనెల 27న జిల్లాకు రానున్నారు. ముత్తుకూరు మండలంలోని ఏపిజెన్‌కోలో జరిగే కార్యక్రమాలలో ఆయన పాల్గొంటారు. ఇందుకు సంబందించిన అధికార ప్రకటన రావాల్సివుంది.

## సంక్షేమాభివృద్ధే జగనన్న లక్ష్యం



**మర్రిపాడు,అక్టోబర్15,ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మర్రిపాడు మండలం చిలకపాడులో సచివాలయం, ఆర్‌బికె, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా తొలుత ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికి శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో 35లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని, 21.6లక్షలతో నిర్మించిన రైతుభరోసాకేంద్రాన్ని, 17.5లక్షలతో నిర్మించిన విలేజ్‌హెల్త్ క్లినిక్‌లను ఆయన ప్రారంభించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామాభివృద్ధికోసం లక్షలాది రూపాయలు వెచ్చించిచేపడుతున్న సంక్షేమ అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు అర్హులైనవారికి అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. వాలంటీర్ల పనితీరును ప్రతిచోట అడిగి తెలుసుకున్నారు. తాను చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి పాలనపై మంచి స్పందన లభిస్తోందన్నారు. కలకాలం జగన్నే సిఎంగా ఉండాలని ప్రజలు తెలపడం సంతోషంగా ఉందన్నారు. ఈసందర్భంగా గ్రామంలో పలు సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తెచ్చారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో సమీక్షా సమావేశం ఇర్వహించి నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరిస్తూ ప్రాధాన్యతాక్రమంలో గ్రామాభివృద్ధి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ మండల కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, మండలాధ్యక్షురాలు గంగివరపు లక్ష్మీదేవి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, , సర్పంచ్ ఎస్.రమాదేవి, మండల నాయకులు ఎస్. మోహన్‌రెడ్డి, కె.శ్రీనివాసులునాయుడు, బి.సుబ్బారెడ్డి, వి.రమణారెడ్డి, ఎంపిడిఒ నాగమణి, తహసిల్దార్ హేమంత్‌కుమార్, ఆత్మకూరు సిఐ ఎం.నాగేశ్వరరావ్, ఎస్ఐ రాజేష్, ఓఎస్‌డి చెన్నయ్య, సొసైటీ చైర్మెన్ యర్రమల చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు పదిహేనవ ఆర్థిక సంఘ నిధుల విడుదల

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 15 ప్రభాతవార్త** జిల్లాలోని గ్రామ పంచాయితీలకు 15వ ఆర్థిక సంఘనిధులు రూ.19,67,68,167 రూపాయలు విడుదలైనట్లు జిల్లా పంచాయితీ అధికారి ఎం.ధనలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబందించి రెండవ విడతగా ఈమేరకు 15వ ఆర్థిక సంఘ నిధులు విడుదలైనట్లు పేర్కొన్న ఆమె 2011 జనాభా లెక్కల ప్రకారం పంచాయితీలకు ఈ నిధులను జమ చేయడం జరుగుతోందన్నారు. ఈ నిధులను పంచాయితీల నిర్వహణ, పారిశుద్ద్యం, తాగునీటి సరఫరా, సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితరాలకు ఖర్చుచేయాల్సివుందని ధనలక్ష్మి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం



**మనుబోలు, అక్టోబరు 15 ప్రభాతవార్త** పిడూరు గ్రామంలో శనివారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖా మంత్రికాకాణి గోవర్ధన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ శివార్లలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఆ గ్రామ మాజీ సర్పంచ్, వైసిపి నాయకులు మన్నెమాల నిరంజన్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. మంత్రి దర్గాకి వెళ్లి ప్రార్థనలు చేసి నేరుగా శివాలయం వద్ద పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ నెల 17వ తేది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నంద్యాలలో 2 వేల రూపాయలు రైతు భరోసా విడుదల చేస్తారని తెలిపారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పిడూరు గ్రామంలో 7 కోట్ల 95 లక్షల రూపాయల పనులు జరిగాయని తెలిపారు. గతంలో ఏ ఎమ్మెల్యే, ఏ మంత్రి ఇంత నిధులు వెచ్చించలేదని తెలిపారు. పిడూరులో సాయిమోహన్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి తనకు ఘనస్వాగతం పలకడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీతారామపురం గిరిజన కాలనీ నుండి గడపగడపకు కార్యక్రమాన్ని కొనసాగించి రాత్రి పొద్దుపోయే వరకు గ్రామంలో పర్యటించారు. ఆయన వెంట పార్టీ నాయకులు మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపి గుండాల వజ్రమ్మ, వైస్ ఎంపిపి తిక్కవరపు వెంకట రమణారెడ్డి, సర్పంచ్ కోట్లపాటి చెంచుమున్నెయ్య, వైసిపి నాయకులు ఏడుం మల్లికార్జునరెడ్డి, నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి, చేడిమాల బుజ్జిరెడ్డి, సర్పంచ్ చెముడుగుంట ఏడుకొండలు, ఎంపిటిసి గుమ్మిటి వెంకట సుబ్బయ్య, రాష్ట్ర వ్యవసాయ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, పార్టీ అధికారప్రతినిధి దాసరి మహేంద్రవర్మ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన గడువులోగా భూసేకరణ చేయాలి



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 15 ప్రభాతవార్త** జిల్లాలో చేపడుతున్న జాతీయ రహదారులకు, జలవనరుల ప్రాజెక్ట్‌లకు, రైల్వే ప్రాజెక్ట్‌లకు సంబంధించిన భూసేకరణ నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియపై శనివారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఆర్‌డిఓలు, సంబంధిత ప్రాజెక్ట్‌ల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమైన కలెక్టర్ ప్రాజెక్ట్‌లవారీగా...రెవెన్యూ డివిజన్లవారీగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన వివిధ ప్రాజెక్ట్‌లకు కావలసిన భూములను సేకరించడంలో ఆర్‌డిఓలు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రాజెక్ట్‌వారీగా నిర్దిష్టమైన గడువును నిర్ధారించుకొని ఆ గడువులోగా భూసేకరన ప్రక్రియ పూర్తిచేసేలా ఆర్‌డిఓలు దృష్టి సారించాలన్నారు. జిల్లాకు మంజూరైన వివిధ ప్రాజెక్ట్‌లకు కావాల్సిన భూములు సేకరించడంతోపాటు అలియనేషన్, అడ్వాన్స్ పొజిషన్ ఇవ్వడంలో చాలా జాప్యం జరుగుతోందన్న చక్రధర్‌బాబు ఇకనైనా ఆ విధంగా కాకుండా త్వరితగతిన ఈ ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. జాతీయ రహదారులు, రైల్వేస్, ఏపీఐఐసీ, జలవనరులశాఖ తదితర ప్రాజెక్ట్‌లకు సంబంధించిన భూసేకరణ సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పూర్తిచేయాలన్నారు. భూసేకరణలో ఎటువంటి ఆలస్యం జరగరాదన్న ఆయన క్షేత్రస్థాయిలో ఆయాశాఖల అధికారులు పర్యటించి భూసేకరణ ఎంతవరకు వచ్చిందో ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. భూసేకరణ ప్రక్రియ పూర్తిచేసి సంబంధిత ప్రాజెక్ట్‌లకు అప్పజెప్పిన భూముల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు . త్వరితగతిన భూసేకరణ ప్రక్రియ పూర్తిచేసి ఆయా ప్రాజెక్ట్‌లు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆర్‌డిఓలు-ఆయాశాఖల అధికారులను ఆదేశించారు. కాగా ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ ఎంవీసుధాకర్, ఆర్‌డిఓలయిన మలోల (నెల్లూరు), శీనానాయక్ (కావలి), కరుణకుమారి (ఆత్మకూరు)లతోపాటు స్పెషల్ కలెక్టర్ సువర్ణమ్మ, ఏపీఐఐసీ, ఆర్‌ఎండ్‌బి, రైల్వే, ఇరిగేషన్‌శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి కాకాణికి ఘన స్వాగతం



**వెంకటాచలం అక్టోబర్ 15 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన దిగ్విజయంగా పూర్తి చేసుకోని తెలుగు గెడ్డపై అడుకుపెట్టడంతో సర్వేపల్లి నియోజకవర్గంలోని వైసిపి నాయకులు బారీ సంఖ్యంలో వేలాది వాహనాలతో రేణిగుంట వినమాశ్రము వద్దకు చేరుకోని మంత్రికి గోవర్ధన్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.పూలమాలతో శాలువతో పుష్పగుంచాలతో ఘనంగా సన్మానించి సత్కారించారు.

అనంతరం అక్కడ నుంచి బారీగా వాహనలతో ర్యాలీగా నెల్లూరులోని మంత్రి కాకాణి నివాసానికి చేరుకున్నారు.మంత్రికి జిల్లా ఎస్పీ విజయరావు,పలువురు జిల్లా అదికారులు కలిసి శుబాకాంక్షాలు తెలిపారు.

**టోల్‌ప్లాజ వద్ద మంత్రికి స్వాగతం**

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆస్టేలియా పర్యటన ముగించుకోని జిల్లాకు రావడంతో వెంకటాచలం టోల్‌ప్లాజ వద్ద రాష్ట్ర వైసిపి కార్యదర్శి కోటంరెడ్డి,గిరిధర్‌రెడ్డి,కోడూరు కమలాకర్‌రెడ్డి,పిండి సురేష్,రాజరాజ్వేర్ దేవాస్దానం చెర్మన్,అలహరి విజయకూమర్,వేదగిరి నరసింహ దేవా స్ధానం చెర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, సూరిశెట్టి నరేంద్ర, చైతన్య,నెల్లూరు రూరల్‌లోని పలువురు కార్పోరేటర్లు మంత్రిని కలిసి ఘనంగా సన్మానించి సత్కారించారు.

## లక్ష 33 వేల ఎకరాల్లో లేట్ ఖరీప్ సీజన్లో పంట నమోదు



**బుచ్చి అక్టోబర్ 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని జొన్నవాడ, పెనుబల్లి గ్రామాలలో జిల్లా కలెక్టర్ కెవిఎన్ .చ క్రధర్‌బాబు పర్యటించి ఈ పంట నమోదు,ఈకెవైసి ధ్రువీకరణ వివరాలను పరిశీలించారు.ఈకార్యక్రమంలో భాగంగా తొలుత జొన్నవాడ గ్రామంలోని సర్వేనెంబర్ 74-4లో రైతు సింగిరి చిన్న రమణయ్య,59-10 సర్వేనెంబర్‌లో రైతు ముంగర మల్లయ్య,48-3 సర్వే నెంబర్‌లో జల్లి శేషయ్య పొలాలను పరిశీలించారు. పెనుబల్లి గ్రామంలో 325-3 సర్వేనెంబర్‌లో రైతు దాసరి రాకేష్, 408-2 సర్వేనెంబర్‌లో కౌలు రైతు సుప్రజ పొలాలను పరిశీలించారు. ఈ-పంట,ఈ-కేవైసి వివరాలు పట్టాభూములా బోర్లు ఉన్నాయా అని రైతులను అధికారులును అడిగి తెలుసుకున్నారు. ఈకేవైసి రికార్డు డేటా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతు జిల్లాలో సకాలంలో వర్షాలు కురిశాయని సోమశిల జలాశయంలో నీరు పుష్కలంగా ఉందని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా లక్షా 33 వేల ఏకరాలలో లేట్ ఖరీప్ సీజన్‌లో పంట నమోదు జరిగిందని ఆయన చెప్పారు. దీనికి సంబంధించి రైతు ఈ కేవైసి ధ్రువీకరణ కూడా జరుగుతుందని అన్నారు.ఆదివారానికి కార్యక్రమం కూడా పూర్తి అవుతుందని అన్నారు.ఈ సంవత్సరం ఈ పంట నమోదు ఎట్టి పరిస్థితులలో సకాలంలో పూర్తి చేసి సీజన్‌కు ముందుగానే మొత్తం వివరాలన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో 385 గ్రామ వ్యవసాయ సహాయకులు, వీఆర్‌ఓలతో బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.వచ్చే రెండు రోజులలో ఈకెవైసి పూర్తి చేయడం జరుగుతుంని చెప్పారు. తహసిల్దారు ప్రమీలమ్మ, వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి, వ్యవసాయ సహాయకులు ఇందు,వీఆర్‌ఓ రామకృష్ణారెడ్డి, సర్పంచి కందికట్టు పెంచలయ్య, తదితరులున్నారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రజలకు ఎంతో ఉపయోగకరం



**కోవూరు,అక్టోబం15 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మరింత మెరుగైన వైద్యసేవలు అందాలన్న ఉద్దేశంతో ఈ నెల 21 తేదిన వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి ఫ్యామిటీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటుందని, ఇది ఆ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో ఉన్న వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను శనివారం ఆయన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్యతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి మండలంలో రెండు పీహెచ్‌సీలు ఉంటే అందులో ఇరువురు వైద్యాధికారులు ఉంటారని, ఈ పీహెచ్‌సీ పరిధిలోని 10 గ్రామాల్లో ఏర్పాటు చేసి ఉన్న వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా నెలలో ఒక రోజు డాక్టర్ ఆ గ్రామాలను సందర్శించి వైద్య సేవలపై సలహాలు, సూచనలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో ఒక మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్, సూపర్‌వైజర్, ఏఎన్ఎం, ఆశా , ఫీల్డ్ అసిస్టెంట్లు ఉంటారన్నారు. ఈ హెల్త్ క్లినిక్‌లో 12 రకాల వైద్య సేవలతో పాటు 62రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఇందులో 67 రకాలు సంబంధించిన మందులు సిద్ధంగా ఉంటాయన్నారు. ప్రజల ముంగిటికే వైద్య సేవలు అందించేందకే ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి హెల్త్ క్లినిక్‌లో బీఎస్సీ నర్సింగ్ చదివి మంచి శిక్షణ కలిగిన మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ ఉదయం 9 గంటల నుంచి 4 వరకు సేవలు అందిస్తారన్నారు. ప్రజలు కూడా హెల్త్ క్లినిక్ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లోని ఆశా, ఆరోగ్య సిబ్బంది ఈ క్లినిక్ ద్వారా ఏయే సేవలు అందిస్తున్నారో ప్రజలకు అంగాహన కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో నూతనంగా 176 ప్రాథమిక కేంద్రాల నిర్మాణాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి 12 ఆరోగ్య కేంద్రాల మంజూరయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులకు సూపర్‌వైజర్‌లకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ రవిబాబు, డాక్టర్ ఇర్ఫాన్, సీహెచ్‌వో నరసమ్మ, పీహెచ్ఎన్ బేబి జాయిసీ, ఎంపీహెచ్‌ఈవో కృష్ణమూర్తి, సూపర్‌వైజర్లు శ్రీధర్, దిలీప్, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## యువతకు ఆదర్శం అబ్దుల్ కలాం

**నెల్లూరుటౌన్,అక్టోబరు 15 ప్రభాతవార్త:** యువతకు స్ఫూర్తిదాత ప్రముఖ దేశభక్తుడు మాజీ రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్ కలాం అని నెల్లూరుజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాశ్ అన్నారు.కలాం 89వ జయంతి సంధర్బంగా శనివారం కేతా అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఏవీకే ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈసంధర్బంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానకిఇ రక్షణ కవచంలాంటి ఆయుధాలు తయారు చేసి శత్రుదేశాల గుండెల్లో అలజడి పుట్టించిన మహోన్నత వ్యక్తి కలాం అని ఆయన కొనియాడారు.నిజాయితీ దేశభక్తి నిస్వార్ధతకు మారుపేరు డాక్టర్ అబ్దుల్ కలాం అని ఆయన ప్రశంసించారు.ఆయన ఆదర్శాలు,ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు.ఈసంధర్బంగా మోహన్ శ్రీనివాసస్వామిని ఘనంగా సత్కరించారు.పేదలకు చీరలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో నిర్వాహకులు కేతా సుబ్బారావు,గౌతమబుద్ద వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవ రాయప్ప తదతరులు పాల్గొన్నారు.

## ఆంధ్రుల రాజధాని అమరావతే



**కావలి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** ఆంధ్రుల రాజధాని అమరావతేనని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న వికృతమైన సంస్కకరణలు ప్రతి ఒక్కరి జీవితాన్ని దుర్భరంగా మారుస్తున్నాయని జగన్ సర్కార్‌పై తెలుగుదేశం పార్టీ నేతలు ధ్వజమెత్తారు. కావలి టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు శనివారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, రైతు విభాగం ఉపాధ్యక్షుడు బొట్లగుంట శ్రీహరినాయుడు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావులు పాల్గొని మాట్లాడారు. అమరావతి రాజధాని విషయంలో వైసిపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణం, దుర్మార్గమన్నారు. అమరావతి రాజధాని కోసం రైతులు చేసిన త్యాగం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి తన సొంత ప్రయోజనాల కోసం అమరావతి ఉద్యమాన్ని నీరుగారుస్తున్నారని దుయ్యబట్టారు. గత మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పేర్లు మార్చడం, పగులగొట్టడం,తప్పుడు కేసులు పెట్టడం తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమి లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే మూడు రాజధానులు అక్కరలేదన్నారు. ఒక్క అమరావతినే రాజధానిగా ప్రకటిస్తే సరిపోతుందన్నారు. రాష్ట్ర ప్రజలు కోరుకునేది కూడా అమరావతి రాజధాని అని తెలిపారు. ఉద్యోగాలు, తాగునీరు, రోడ్లు, మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు, మంచి విద్య, అభివృద్ధి చేసి చూపించాలే తప్ప మూడు రాజధానులు కాదని హితవు పలికారు. మూడు రాజధానుల పేరిట ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టవద్దని హెచ్చరించారు. జగన్ పరిపాలన చూస్తుంటే రాజారెడ్డి రాజ్యం కూడా ఇంత దుర్మార్గంగా వుండేది కాదన్నారు. ఇకనైనా మూడు రాజధానుల ప్రసక్తికి స్వస్తి చెప్పి అమరావతినే రాజధానిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే తెలుగుదేశం పార్టీ ఇతర ప్రజా సంఘాలతో కలిసి చేపట్టే ఆందోళన కార్యక్రమానికి ఈ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి కావలి రూరల్ మండల రైతు అధ్యక్షులు పులి సుధాకర్, పట్టణ రైతు అధ్యక్షుడు చిట్టాబత్తిన మాల్యాద్రి, పులిమి భాస్కర్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మద్దూరి రవియాదవ్, రూరల్ మండల యువత ప్రధాన కార్యదర్శి పులి రమేష్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మోర్ల సురేష్‌గౌడ్, రూరల్ మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ రఫీ, ఉప్పాల మాలకొండయ్య, వెలగపూడి సుందర శ్రీనివాస్, వాయిల కనకయ్య, కోవూరు వెంకట నారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## వ్యవసాయ మంత్రికి మండల కన్వీనర్ ఘనస్వాగతం



**ముత్తుకూరు, అక్టోబర్15, ప్రభాతవార్తః** వ్యవసాయశాఖా మంత్రి కాకాణి.గోవర్ధనరెడ్డి ఆస్ట్రేలియా పర్యటన విజయవంతంగా పూర్తిచేసుకొని వచ్చిన సందర్భంలో ఎయిర్‌పోర్టు వద్ద మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు.వ్యవసాయ రంగంపై సదస్సులకు ఆస్ట్రేలియాకు వెళ్ళిన విషయం తెలిసిందే ఆయనతోపాటు మండల నాయకులు కూడా ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## వైద్య ఆరోగ్యశాఖ సంస్కరణలను స్వాగతిస్తాం



**నెల్లూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త-వైద్యం :** వైకాపా ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖలో ప్రవేశపెట్టిన సంస్కరణలను స్వాగతిస్తున్నామని హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ (హంస) జిల్లా అధ్యక్షుడు చేజర్ల.సుధాకర్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని మూలాపేట, రాజాగారి వీధిలో ఒ భవనంలో ఆ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో మొదటగా జరిగిన మెడికల్ ఆఫీసర్ల బదిలీలు కూడా జూమ్ కౌన్సిలింగు నిర్వహించి ఎవరికి ఇబ్బంది కలగకుండా చూడడం జరిగిందన్నారు. అలాగే పిహెచ్‌సీల పరిధిలో ఉన్న మిగతా అన్ని క్యాడర్లకు కూడా కౌన్సిలింగు పారదర్శకంగా జరిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పెద్దపరియ పిహెచ్‌సీలో ఉత్తమ సేవలందించి రోగులు సంఖ్యను భారీగా పెంచి, ఉద్యోగుల మన్ననలు పొంది ఎసిఎస్ఆర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిన డాక్టర్ కె.జెమీమాని ఉద్యోగ సంఘ నాయకులు ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హంస జిల్లా కార్యదర్శి బి.కమల్‌కిరణ్, కోశాధికారి శేషగిరిరావు, డాక్టర్ ఎ.మాధవ, బి.చలపతి, కృష్ణవేణి, రాజమ్మ, కల్పన, మాధురి, వెంకటరమణయ్య, ప్రభాకర్, నాగలక్ష్మి, లతా, ప్రమీల, రాజారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చుండి పాఠశాలలో గ్లోబల్‌హేండ్‌వాష్‌దినోత్సవం



**వలేటివారిపాలెం అక్టోబరు 15, ప్రభాతవార్త:**మండలంలోని చుండి గ్రామంలో శనివారం గ్లోబల్ హేండ్‌వాష్ దినోత్సవాన్ని నిర్వహించారు.ఏఎన్ఎం ప్రమీల ఆధ్వర్యంలో పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా చేతులు అపరిశుభ్రతే పలు అనారోగ్యాలకు కారణమన్నారు. ప్రతి ఆహారం మనం చేతులు ద్వారానే తీసుకుంటామన్నారు. అలాంటి పరిస్థితుల్లో చేతులుకు గల మలినాలు శరీరంలోకి ప్రవేశించి అనారోగ్యానికి గురవుతున్నట్లు విద్యార్దులకు వివరించారు. ప్రధానంగా అంగన్‌వాడీ చిన్నారులు తెలిసీతెలియని వయస్సులో అపరిశుభ్రతకు లోనవుతారని తెలిపారు. ఇటువంటి పరిస్థితులలో చేతులు పరిశుభ్రంగా కడుగుకోవాలని సూచించారు.ఇందుకు 7రకాల పద్ధతులును ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబయ్య, అంగన్‌వాడీ టీచరు రాజ్యం, ఆషావర్కర్ ఎం.వరమ్మ తదితరులు ఉన్నారు.

## విద్యార్ధులకు చేతుల శుభ్రతపై అవగాహన

**నెల్లూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త-వైద్యం :** గ్లోబల్ హ్యాండ్ వాష్‌డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య ఆదేశాలతో శనివారం నగరంలోని సంతపేటలో ఉన్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో చేతుల శుభ్రతపై ఆవశ్యతను గూర్చి విద్యార్ధులకు డెమో శ్రీనివాసరావు వివరించారు. చేతుల శుభ్రత-ఆరోగ్య భద్రత నా ఆరోగ్యం నా చేతుల్లోనే అన్న నినాదంతో చేతుల పరిశుభ్రత అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్ధులకు చేతులను సబ్బుతో ఏలా శుభ్రపరుచుకోవాలో 6 పద్దతుల ద్వారా వివరించారు. మనిషి విసర్జించే మలంలో ఎక్కువ బాక్టీరియా నులి పురుగులు ఉంటాయని, మనం చేతులను సరిగా శుభ్రపరుచుకోకపోతే మనకు తెలియకుండానే కంటికి కనిపించని సూక్ష్మ క్రిములు తిరిగి మనిషి శరీరంలోకి ప్రవేశించి అనారోగ్యానికి గురిచేస్తాయని వారికి తెలియచేశారు. భోజనానికి ముందు, తరువాత కూడా చేతులను శుభ్రపరుచుకోవాలని విద్యార్ధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెడ్‌మాస్టర్ సూర్యనారాయణ, జిల్లా విస్తృత ప్రచార అధికారి శ్రీనివాసరావు, హెచ్‌ఈఈఓ నరసింహారావు, హెల్త్ ఎడ్యుకేటర్ సునీతలు పాల్గొన్నారు.

## భావితరాలకు ఆదర్శప్రాయుడు అబ్దుల్‌కలాం

**నెల్లూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త-వైద్యం :** భారతరత్న బిరుదాంకితుడు, రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ అనే నామాన్ని సొంత చేసుకున్న ఏకైకవ్యక్తి అబ్దుల్‌కలాం అని ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నెల్లూరు రూరల్ నాయకుల ఆధ్వర్యంలో అబ్దుల్‌కలాం జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్‌రెడ్డి అబ్దుల్‌కలాం లాంటి మహోన్నత వ్యక్తుల వలన దేశం అభివృద్ధి చెందుతుందనడంలో ఏలాంటి అతిశయోక్తి లేదన్నారు. దేశం కోసం ఆయన ఎన్నో త్యాగాలు చేసిన వ్యక్తని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెన్ని.రమణయ్య, మాతంగి.కృష్ణ, దొడ్డపనేని.రాజానాయుడు, సాభిర్‌ఖాన్, నెల్లూరు.శీనయ్య, పెంచలయ్యానాయుడు, నెల్లూరు.మురళి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలో భూకబ్జాలమయం

**నెల్లూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త-వైద్యం :** వైసీపీ ప్రభుత్వ, ప్రజల భూములు సైతం వైకాపా భూబకాసురుల చేతుల్లోకి వెళ్ళిపోతున్నాయని నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ శనివారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రానికి తెచ్చిన పెట్టుబడులన్నీ వెనక్కి పోతుంటే చిరునవ్వులు చిందిస్తూ ఫోటోలకు ఫోజులు ఇస్తూ కూర్చున్నాడని జగన్‌ని విమర్శించాడు. ఎమి అభివృద్ధి చేశారో చెప్పుకోలేరు, ఇంటింటికి గడపల్లో తిన్న చెప్పుదెబ్బలు చెప్పుకోలేరు. మంత్రి ఏమో ప్రాంప్టు లేకుండా మీడియా ముందుకు రాలేరని అన్నారు. ఆనాడు అమరావతికి మద్దతు పలికిన జగన్ ఇప్పుడు ఎవరి కోసం ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నాడని ప్రశ్నించారు. జగన్ వచ్చాకే విశాఖ నుంచి ప్రముఖ సంస్థలన్నీ పరారయ్యాయని, ఉత్తరాంధ్ర వాసులకి తిరుపతి వెళ్ళకుండానే గుండు కొట్టే జగన్ సరికొత్త పథకమే 3 రాజధానులన్నారు. వికేంద్రీకరణంటే విభజించి దోపిడీ చేయడమేనన్నారు. రాష్ట్ర ప్రజలు కోరుకునేది ఉద్యోగాలు, అభివృద్ధి, మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు, మంచి జీవన ప్రమాణాలే తప్ప మూడు రాజధానులు కోరుకోలేదన్నారు. అమరావతే రాజధానిగా ఉండాలని హైకోర్టు స్పష్టంగా పేర్కొందన్నారు. నేడు కియా మోటార్లు ఉత్పత్తి చేసిన కార్లు రోడ్లపైకి ఏ విధంగా వస్తున్నాయో అలాగే జగన్ ప్రభుత్వం ఆటంకాలు సృష్టించకుండా ఉంటే రాష్ట్ర అభివృద్ధి కూడా అమరావతి ద్వారా గాడిన పడేదన్నారు. జగన్ వింత సంస్కరణలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. వికేంద్రీకరణ పటిష్టమైన క్రియాత్మకమైన పంచాయతీలు అందించే పాలనా వ్యవస్థలో ఉంటుందని. మూడు, 30 రాజధానులతో కాదని వెల్లడించారు. 25మంది ఎన్నికైన ఎంపీలతో వైసీపీ ఎందుకు రాష్ట్ర ప్రజల హక్కులు, ఈ ప్రాంతాల ప్రజల వాటా కోసం పార్లమెంటులో ప్రశ్నించలేదని ఆయన ఆ ప్రకటనలో జగన్ ప్రశ్నించారు.

## భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి



**సంగం అక్టోబర్ 15 ప్రభాతవార్త:** భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని సంగం గ్రంధాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం లైబ్రరియన్ రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అబ్దుల్‌కలాం దేశానికి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతు శాస్త్ర సాంకేతిక రంగంలో ఆయన చేసిన కృషి అద్భుతమని కొనియాడారు.ఈకార్యక్రమంలో కంటాబత్తిన రవీంద్రరెడ్డి, కంటాబత్తిన శ్రీహరిరెడ్డి, మాజీ గ్రామ పరిపాలనాదికారి ఆదిశేషయ్య, వైసిపి నాయకులు కాకు మధుసూదన్‌యాదవ్, విద్యార్ధిని ,విద్యార్ధులు పాల్గోన్నారు.

## అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం



**కావలి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** భారతదేశం శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయమని వక్తలు తెలిపారు. కావలి పట్టణ వెంగళరావునగర్ విశ్వశాంతి పాఠశాలలో శనివారం అబ్దుల్ కలాం 91వ జయంతి వేడుకలు నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, గౌరవ సలహాదారులు షేక్ సిరాజ్ మొగల్, షేక్ యస్.యస్.రసూల్, గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, ఉపాధ్యక్షులు విజయ్ దేవరకొండ, విశ్వశాంతి పాఠశాల కరస్పాండెంట్ డి.వి.రమణయ్య, చేవూరి ప్రభయ్య తదితరులు పాల్గొని కలాం గొప్పతనాన్ని కొనియాడారు. కలాం బాటలో అందరు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

## చేతుల శుభ్రతతో ప్రజారోగ్యం పెంపు



**నెల్లూరురూరల్, అక్టోబరు15 ప్రభాతవార్త:** చేతులను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రజారోగ్యం పెంపొందుతుందని ఎంపిడిఓ శైలేంద్రకుమార్ తెలిపారు. ప్రపంచ చేతులు శుభ్రపరచు దినోత్సవాన్ని శనివారం నెల్లూరురూరల్ మండలం ములుముడి గ్రామ పాఠశాల్లో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేతులు శుభ్రపరచుకోవడాన్ని విద్యార్దులకు చిన్ననాటి నుండే అలవాటు చేయాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్దులుతో అవగాహనా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకం అమలును సమీక్షించారు. ఈకార్యక్రమంలో ఇఓపిఆర్‌డి జలజాక్షి, ఎఇ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మత్యకారేతర ప్యాకేజిపై గ్రామ సభలు

**ముత్తుకూరు, అక్టోబర్15, ప్రభాతవార్తః** ముత్తుకూరు మండలంలో అర్హులైన వారికి మత్యకారేతర ప్యాకేజ్‌ని పంపిణీచేసేందుకు 20 పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్‌దార్ మనోహర్‌బాబు అన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు ప్రతి లబ్దిదారులు ఇళ్ళకు వెళ్లి బ్యాంక్ అకౌంట్,రేషన్ కార్డు,ఆదార్‌లింకైన బ్యాంక్ వివరాలు తెలియజేయాలన్నారు.ఈనెల 18,19తేదీలలో ఏమైనా అభ్యంతరాలుంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవలసింది గా కోరారు.ఏప్రేల్ 2019 నాటి రేషన్ కార్డులదారుల జాబితాను సచివాలయాలలో ఏర్పాటు చేశామన్నారు.

## పియంకిసాన్ దరఖాస్తుకు నేడు చివరిరోజు



**నెల్లూరురూరల్, అక్టోబరు15 ప్రభాతవార్త:** పియం కిసాన్ పథకానికి అర్హత కలిగిన రైతులు ధరఖాస్తు చేసుకునేందుకు ఆదివారం అనగా నేడు చివరిరోజని మండల వ్యవసాయ అధికారి ఎస్వీ నాగమోహన్ తెలిపారు. శనివారం రూరల్ పరిధిలోని కందమూరు, వెల్లంటి తదితర గ్రామాల్లో పర్యటించి రైతు భరోసా కేంద్రాలను సందర్శించారు. పియం కిసాన్ నమోదును సమీక్షించారు. రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, ధరఖాస్తు చేసుకునేందుకు రైతులు స్థానిక రైతు భరోసా కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. ధరఖాస్తు చేసుకున్న వారికి ఏడాదికి ఆరు వేల రూపాయలు మూడు విడతలుగా అకౌంటుకు జమఅవుతాయన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆపరేషన్లలో అనస్థీషియా ప్రధానం



**నెల్లూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త-వైద్యం :** ఆపరేషన్‌లు చేయడంలో, రోగులకు దీర్ఘకాలిక నొప్పులను నివారించడంలో, ఎలాంటి నొప్పి తెలియకుండా కాన్పులు నిర్వహించడం, ప్రమాదాల్లో గాయపడిన వారికి నొప్పిలేకుండా చేసేందుకు అనస్థీషియా (మత్తు) పాత్ర ఎంతో కీలకమని అపోలో అనస్థీషియా హెచ్ డాక్టర్ రాజమోహన్‌రెడ్డి వెల్లడించారు. ప్రపంచ మత్తు వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అపోలో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో శనివారం మత్తు దినోత్సవానికి కారణమైన డాక్టర్ మోర్టాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి డాక్టర్లు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో డాక్టర్ రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ 1846 అక్టోబర్ 16న అమెరికా ఈథర్ వినియోగించి తొలిసారిగా శస్త్రచికిత్స చేశారని తెలిపారు. అందువల్లనే మత్తు వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. అనస్థీషియా విభాగంగా సాంకేతికతను వినియోగించుకుని అనేక విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. ఇందులో కూడా కార్డియాక్ అనస్థీషియా ఇలా స్పెషలైజేషన్‌లున్నాయన్నారు. మత్తు వైద్యుల సేవలు ఏనలేనివన్నారు. రోగి బీపి, నాడి సక్రమంగా ఉండేలా చేయడం, వెంటిలేటర్ నుండి రోగిని సాధారణ స్థితికి తీసుకురావడం, ఒక విధంగా రోగిని రికవరీ చేయడం మత్తు డాక్టర్ల ప్రధాన విధన్నారు. నొప్పిని మెడిసిన్ సైతం అనస్థీషియాలో ఒక భాగమన్నారు. క్రిటికల్ కేర్ మెడిసిన్ అనస్థీషియా పరికరాలతో శరీరం లోపల అవసరమైన నరానికి మాత్రమే మత్తు ఇచ్చి సర్జరీలు చేసేందుకు దోహదపడుతున్నామన్నారు. దీర్ఘకాలిక మోకాళ్ళు, ఇతర శరీర నొప్పులున్న వారికి అపోలో ఆసుపత్రిలో పెయిన్ రిలీఫ్ పొందవచ్చన్నారు. ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరామ్‌సతీష్ మాట్లాడుతూ మత్తు డాక్టర్లకు ప్రపంచ అనస్థీషియా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్లు మధు, స్వాతిలు పాల్గొన్నారు.

## అర్హులందరికి ఓటు హక్కు కల్పించాలి



**వలేటివారిపాలెం అక్టోబరు 15, ప్రభాతవార్త:** అర్హులందరిని ఓటు హక్కు కలి ్పంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కందుకూరు తెదేపా ఇన్‌చార్జీ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం వలేటివారిపాలెంలో మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం అధ్యక్షతన ఓటు హక్కు కల్పించుట, పోలింగు చేయించుకొనుటలో మెళుకవలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికి ఓటు హక్కు కల్పించడంలో తమ పార్టీ పరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఇందుకు అవసరమైన ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన బూత్‌లెవల్ మెంబర్లుకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు వలేటి నరసింహం,కాకుమాని ఆంజనేయులు,సాధు చెన్నకేశవులు,సాధు లక్ష్మయ్య, గుత్తా తిరపతయ్య, షక్ర్ కాజావలి, మన్నం మాధవరావులతోపాటు వివిధ గ్రామాల కార్యకర్తలు నేతలు పాల్గొన్నారు.

## చదువులతోపాటు పరిశుభ్రత చాలా అవసరం

**ముత్తుకూరు, అక్టోబర్15, ప్రభాతవార్తః** చదువులతోపాటు పరిశుభ్రత చాలా అవసరమని ముత్తుకూరు ప్రాదమికపాఠశాల ఉపాద్యాయురాలు మేరిమంజుల అన్నారు. శనివారం గోగుల్ హ్యాండ్‌వాష్ సందర్భంగా పరిశుభ్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్దులకు చదువులతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరమని అన్నారు.ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రిజ్ బహూకరణ



**వలేటివారిపాలెం అక్టోబరు 15, ప్రభాతవార్త:** మండలంలోని పోలినేనిపాలెం సచివాలయానికి ఆ గ్రామ నివాసి ముండ్లమూరు జెడ్పీ హైస్కూలు హెచ్‌ఎం బి.మాధవరావు సుమారు రూ.10వేలు విలువగల ఫ్రిజ్/కూలర్‌ను బహుకరించారు.ఈ మేరకు శుకృవారం సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి సమక్షంలో కార్యదర్శి వెంకటేశ్వర్లుకు అందచేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దాత చేయూత పలువురికి స్ఫూర్తినిస్తుందని అన్నారు. హెచ్‌ఎం మాట్లాడుతూ తన తండ్రిజ్ఞాపకార్ధం సచివాలయసిబ్బంది సౌకర్యార్ధం బహుకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర,ఉపాధ్యాససంఘనేత సంగా రవీంద్ర,వీఆర్వో అంజనీకుమారి, వెల్ఫేర అసిస్టెంట్ రత్నకుమారి,మిడిల్ లెవల్‌ప్రొవైడర్ స్వాతి, డిజటల్‌అసిస్టెర్ రాజీవ్, ఇంజనీరింగు అసిస్టెంటు నరసింహరావు,మహిళాపోలీస్ ప్రసన్నకుమారితోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలాంకు ఘననివాళి

**ఉలవపాడు, అక్టోబరు 15, ప్రభాతవార్త :** ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర ంలో మాజీ రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్ కలాం జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. భౌతిక శాస్ర్త అధ్యాపకులు త్రినాథ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం పేద కుటుంబంలో జన్మించి నిరంతర కృషితో అంచెలంచలుగా ఎదిగి అత్యున్నత పదవిని అదిరోహించిన తీరును, మన దేశ శాస్ర్త సాంకేతిక రంగాల్లో కలాం పాత్రను వివరించారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు సుజాత మాట్లాడుతూ కలాం దేశ అత్యున్నత పదవిని అదిరోహించినా అధ్యాపక వృత్తిపై గల మమకారాన్ని విద్యార్థులపై గల ప్రేమాభిమానాలను వివరించి, కలాం చెప్పిన కలలు కనండి వాటి సాకారానికి నిరంతరం శ్రమించండి అని పలికిన మాటలను స్మరిస్తూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని, రాష్ట్రపతిగా చేసిన సేవలు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ చేసి మండల వైస్ ఎంపీపీ

**ఉలవపాడు, అక్టోబరు 15, ప్రభాతవార్త :** అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మండల వైస్ ఎంపీపీ సయ్యద్ ఫజుల్ ఆధ్వర ంలో ఉలవపాడు ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబరు ఎస్‌కే ఖాదర్‌భాష, వార్డుమెంబరు రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## తిప్పలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్‌డే



**బిట్రగుంట, అక్టోబరు 15 ప్రభాతవార్త** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్పలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల వసతి గృహం నందు శనివారం గ్లోబల్ హ్యాండ్ వాషింగ్‌డే కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. కోవూరుపల్లి పిహెచ్‌సి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అడిషినల్ డైరెక్టర్ కె.అనిల్‌కుమార్ విద్యార్థినులకు చేతులు శుభ్రం పర్చుకోకపోతే వచ్చే వ్యాధులు గురించి, నులి పురుగుల వల్ల రక్తహీనత ఎలా ఏర్పడుతుందని నివారణకు ఏ చర్యలు తీసుకోవాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అంతకుముందు అడిషినల్ డైరెక్టర్ జిల్లా వైద్యాధికారి కె.పెంచలయ్యతో కలిసి సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె వైద్యాధికారులు సుధీర్, ప్రమోద్, కావలి డిప్యూటీ డియంఅండ్‌హెచ్‌వో బ్రిజిత, కోవూరుపల్లి పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ సీమాతబాసు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్‌ఆర్‌లో డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి




**బిట్రగుంట, అక్టోబరు 15 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం స్వర్గీయ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం జయంతిని ఇన్నోవేషన్‌డేగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.నారాయణరెడ్డిలు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి అబ్దుల్ కలాం చేసిన సేవల్ని స్మరించుకుంటూ ఆయన నేటి తరానికి ఎంతో ఆదర్శనీయుడని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ డిపార్ట్‌మెంట్ సీనియర్ అధ్యాపకులు జగదీష్‌కుమార్, ఏవో ఆర్.వి.రమణారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త కిరణ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

**రైల్వే అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో....** విశ్వనాధరావుపేటలోని ఇబ్రహీంపేటలో డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహానికి రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎస్.కె.నూరుద్దీన్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మానవ హక్కుల పరిరక్షణ సమితి మండల శాఖ ఉపాధ్యక్షుడు దాసరి సునీల్, కార్యదర్శి బొంతా సుధీర్, మాజీ సైనికోద్యోగి ఏనుగుల ప్రతాప్‌రెడ్డి, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సాగునీరు విడుదలపై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**బిట్రగుంట, అక్టోబరు 15 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని రైతుల కోరిక మేరకు వరినార్లు పోసుకునేందుకు కావలి కాలువకు సోమశిల జలాల్ని శనివారం విడుదల చేసినందుకు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి, సంబంధిత అధికారులకు మండల రైతాంగం తరఫున వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. గత మూడు సంవత్సరాల నుంచి ఐఎబి సమావేశానికి ముందే రైతులు సకాలంలో పంటలు పండించుకునేందుకు వీలుగా కావలి కాలువకు సోమశిల జలాల్ని విడుదల చేస్తున్నందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## కొడవలూరు జెడ్పిపి పాఠశాల విద్యార్థులతో క్రాఫ్ట్ మేళా



**కొడవలూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త :** కొడవలూరు మండలం కేంద్రంలో ఉన్న జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల నందు క్రాఫ్ట ఉపాధ్యాయుడు ఆదినారాయణ అధ్యర్యంలో క్రాఫ్ట్ మేళా నిర్వహించారు. ఈ క్రాఫ్ట్ మేళాను పాఠశాల ప్రదానోపధ్యాయురాలు ఇంధిర చేతుల మీదగా ప్రారంభించారు. ఈ క్రాఫ్ట్ మేళాలో విద్యార్థిని, విద్యార్థులు 100 కు పైగా వివిధ రకాలైనటు వంటి క్రాఫ్ట్‌లు తయారు చేసి ప్రదర్శనలో ఉంచడం జరిగింది. ఈ ప్రదర్శనలో పాల్గోన్న విద్యార్ధులకు ప్రధమ,ద్వితీయ, తృతీయ మరియు ప్రదర్శనలో పాల్గోన్న ప్రతి విద్యార్థిని, విద్యర్థులకు బహుమతులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.

## దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వ పాలనను అంతం చేయాలి



**కొడవలూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త:** దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వ పాలనను అంతం చేయాలి అని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని పి.ఎస్.ఆర్ కాళ్యాణ మండపం నందు శుక్రవారం రాత్రి కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన జరిగిన పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అభినందన సభలో అయన మాట్లాడుతూ జిల్లాలో బెజవాడ గోపాలరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య వంటి మహోన్నత నాయకులను చూశామన్నారు. అలాంటి జిల్లాలో ఇప్పుడు దిగజారిన నాయకులను చూస్తున్నట్లు ఆవేధన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలిగించడం దుర్మార్గమని మండిపడ్డారు. అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ఉంనన్నారు. టీడీపీ కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి కోవూరు నియోజకవర్గం టీడీపీ గెలుపుకోసం పట్టుదలతో కృషి చేస్తాను అని అన్నారు. ఈ సభలో జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, కురుగుండ్ల రామకృష్ణ, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, జెడ్పీ మాజీ చైర్మన్ చెంచల బాబు యాదవ్, టీడీపీ నాయకులు పనబాక కృష్ణయ్య, తాళ్లపాక అనురాధ, కొటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సన్నపురెడ్డి వేణుగోపాలరెడ్డి, చెముకుల కృష్ణచైతన్య, కొడవలూరు మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, కోడూరు బుజ్జిరెడ్డి, చెక్క మధన్, కేతు వెంకటరమణరెడ్డి, కోడూరు సుధకర్‌రెడ్డి, గరికపాటి రాజేంద్ర, కరకాటి మల్లికార్జున్, నాశం ప్రసాద్, జొన్న శివకుమార్, మాగుంట సతీష్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గం మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోనారు.

## రైతులు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలి

**కావలి రూరల్, అక్టోబరు 15 ప్రభాతవార్త** ఎడగారులో పంట వేసిన రైతులందరూ తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని కావలి ఎడిఎ కె.కన్నయ్య తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో పంట వేసిన రైతుల పంట వివరాలను ఈక్రాప్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈకెవైసి నమోదు చేసుకునేందుకు చివరి తేది ఈ నెల 16 అని కావున రైతు సోదరులు వారివారి గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద రైతు భరోసా కేంద్రం నందు ఈకెవైసి చేయించుకోవాలని కోరారు. ఈకెవైసి చేయించుకోని రైతులకు రైతు సంక్షేమ ఫలాలు అందవని తెలిపారు. పంటల బీమా, నష్ట పరిహారం, రైతు భరోసా, పంట రుణాలు వంటి పథకాల ద్వారా లబ్ధి పొందాలంటే తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోవాలని ఆయన కోరారు.

## ఏపీజే అబ్దుల్ కలాం ఆదర్శప్రాయులు



**కోవూరు,అక్టోబం15 ప్రభాతవార్త :** కలలు కనండి .. వాటిని సాకారం చేసుకోండి అంటూ యువతకు మార్గాన్ని నిర్దేశిస్తూ సాధారణ జీవితం గడిపిన ఆక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని మైనార్టీ సంక్షేమ ప్రధాన కార్యదర్శి ఎండీ ఇంతియాజ్ తెలిపారు. పినాకినీ యూత్ వెలూఫ్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం విజయవాడలోని సెర్ప్ కార్యాలయంలో అబ్దుల్ కలాం 97వ జయంతి సందర్భంగా పలువురు ప్రముఖులకు సేవా పురస్కార ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు మండలం పడుగుపాడు గ్రామానికి చెందిన సమాజ సేవకురాలు నిడిగుంట అరుణను ఘనంగా సత్కరించారు. వాసవీ క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు వి. హజరత్తయ్య, పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్‌రాజు, గౌరవాధ్యక్షుడు వై. చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట్వేరరావు, తదితరులు ఉన్నారు.

## హక్కులపై మరింత అవగాహన పెంచుకోవాలి



**కోవూరు,అక్టోబం15 ప్రభాతవార్త :** సమాజంలోని ప్రతి ఒక్కరూ హక్కులు,బాధ్యతలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.చిన్నారావు అన్నారు. కోవూరులో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుట్టిన ప్రతి మనిషికి కుల, మత లింగబేధాలు,సమాన హక్కులు ఉన్నా యన్నారు. ముఖ్యంగా రాజకీయాలు స్వలాభం కోసం ప్రజలను వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులంటే ప్రజల బాగోగులు చూసేవారని, అలాంటి ఉన్నత పదవుల్లో ఉంటూ భూతు పురాణంతో రాజ కీయ వ్యస్థను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు కూడా ఈ విషయాలపై అవగాహన చేసుకుని హక్కులు గురించి తెలుసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి. వేణుగోపాల్, టి. రవికుమార్, సీహెచ్ రామకృష్ణ, పలు సూచనలు చేశారు.

## కోదండరామయ్యకు ఆత్మీయ సత్కారం



**కోవూరు,అక్టోబం15 ప్రభాతవార్త :** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన కోవూరు మండలం నేతాజీనగర్ పాఠశాల ఉపాధ్యాయుడు కోదండరామయ్యకు శనివారం రాత్రి కోవూరులోని ఎన్జీవో సమావేశ మందిరంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా బీటీఏ అసోసియేషన్‌కు సంబంధించిన కోవూరు మండల అధ్యక్షుడు మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శి ఎంపీ నరసింహులు మాట్లాడుతూ కోదండరామయ్య ఉపాధ్యాయులందరికీ ఆదర్శప్రాయుడన్నారు. పాఠశాలలో విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడంలో కోదండరామయ్య దిట్ట అన్నారు. అటువంటి వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించయడం ఉపాధ్యాయ లోకానికే గర్వకారణం అన్నారు. తనకు చేసిన ఈ సన్మానానికి కోదండరామయ్య ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీటీఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు పి. వేణుగోపాల్, అసోసియేట్ అధ్యక్షుడు పి. ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెశ్చ్ రమేష్, జిల్లా గౌరవాధ్యక్షులు పి. చిన్నయ్య, తదితరులుఉన్నారు. కోదండ రామయ్యను పూలమాల మెమెంటో శాలువాతో భారీ స్థాయిలో సత్కరించారు.

## మన చేతులలోనే మన ఆరోగ్యం

**ఉదయగిరి అక్టోబర్ 15 ప్రభాతవార్త** ఉదయగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార క్రమంలో ఉదయగిరి మండల ఎంపిడిఒ హైజాక్‌ప్రవీణ్ గండిపాళెం పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ శ్రీకళతో కలిసి చేతుల పరిశుభ్రతపై విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఒక చేతిని మరోక చేతితో శుభ్రంగా చేసుకోవాలని అన్నారు. నులుపురుగుత నివారణకు శుభ్రత మందు అని చేతుల పరిశుభ్రత ఆరోగ్యానికి పునాది అన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాదులు అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్‌బాషా, ఆరోగ్య విద్యాధికారి వెంకటసుబ్బయ్య, ఇఒపిఆర్‌డి మల్లికార్జున,పంచాయితీ కార్యదర్శి నరసయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్‌భాషా,పాఠశాల ఉపాధ్యాయులు,ఆరోగ్య సిబ్బంది,సచివాలయ సిబ్బంది,వాలింటరీలు, విద్యార్దులు పాల్గోన్నారు.

## నగదు మాయంపై ఖాతాదారులు జాగ్రత్త వహించాలి

**వెంకటాచలం అక్టోబర్ 15 ప్రభాతవార్త** ఇటీవల కాంలో సైబర్ నేరగాళ్ల బ్యాంకు లబ్ధిదారులు ఖాతా నుంచి నగదును మాయం చేస్తున్నారు. దీంతో ఖాతాదారులు తమ ఖాతాను లాక్ చేసుకోవాలని వెంకటాచలం యూనియన్ బ్యాంకు మేనేజర్ డీఎస్ దీపక్, తెలిపారు. ముఖ్యంగా ఖాతాదారులు ప్లే స్టోర్ నుండి మై,ఆదార్,యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. తద్వారా ఖాతాతో నగదు లావాదేవిలు చేసుకోన్న తరువాత లాక్ చేయడం ద్వారా ఖాతా నుండి ఎలాంటి నగదు మాయం మాయం అవదన్నారు..ప్రతి ఖాతాదారులు లాక్,అన్‌లాక్,చేయడం ద్వారా నగదును ఎవ్వరు డ్రా చేయలేరన్నారు. ప్రతి ఖాతాదారులు తప్పని సరిగా మైఆదార్ యూఫ్‌ను డౌన్లోడ్ చేసుకోవలని సూచించారు. వ్యవసాయ సీజన్ కావడంతో రైతులు క్రాప్‌లోనులు మంజూరు చేయటం జరుగుతుందని, క్రాప్‌లోను తీసుకున్న రైతులు సకాంలో బ్యాంకు చెల్లించడంతో మరింత మందికి లోను మంజూరు చేసే అవకాశం కల్గుతుందన్నారు. యూనియన్ బ్యాంకు ఖాతాదారులు బ్యాంకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఎంఎల్‌సి ఎన్నికలకు ఓటు హక్కు నమోదు చేయండి



**ఉదయగిరి అక్టోబర్ 15 ప్రభాతవార్త** ఉదయగిరి మండల రెవిన్యూ అధికారికి మాజీ జడ్‌పి చైర్మన్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ పోన్నుబోయిన చెంచలబా బు యాదవ్ గ్రాడ్యువేట్ ఎంఎల్‌సి ఎన్నికలకు తమ ఓటు హక్కును నమోదు చేయమని ధరఖాస్తులు అందజేశారు. ఈ సందర్బంగా చెంచలబాబుయాదవ్ మాట్లాడుతు గ్రాడ్యువేట్ ఎన్నికలలో టిడిపి బలపరచిన కంచర్ల శ్రీకాంత్‌ను గెలి పించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఏ ఎన్నికలైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా ప్రశాంతగా ఎన్నికలు జరిపించారని చెప్పారు. అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపిస్తే నిరుద్యోగులు ,పట్టభద్రుల సమస్యలకోసం శాసన మండలిలో పోరాటం చేస్తారని తెలియజేశారు. ఉదయగిరి మాజీ సర్పంచ్ షేక్ మొబీనా కూడా మండలాధికారికి ధరఖాస్తు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న,మైనార్టీ రాష్ట్ర సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్,ఎన్ రాజా, ఉడతా సుమన్,టిడిపి నాయకులు,అభిమానులు పాల్గోన్నారు.

## చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి



**నెల్లూరురూరల్, అక్టోబరు15 ప్రభా తవార్త** చేతులు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రతిఒక్కరూ ప్రజారో గ్యాన్ని కాపా డుకోవాలని ఇందుకూ రుపేట ప్రాజెక్టు సిడిపిఓ బి.హేనా సుజన తెలిపారు. ప్రపంచ చేతులు శుభ్రపరచు దినోత్సవాన్ని శనివారం నెల్లూరురూరల్ మండలం ఆమం చర్ల గ్రామం లోని ఎస్టీ కాలని అంగ న్వాడీకేంద్రంలో నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆమె మా ట్లాడుతూ, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు ప్రబలకుండా ఉం టాయన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ అమ్మణ్ణమ్మ, కార్యకర్త ధనమ్మ తదితర తల్లులు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సేవాజ్యోతి కాలని తదితర అంగన్‌వాడీ కేంద్రాలను సిడిపిఓ బి.హేనాసుజన సందర్శించి ఆహార నాణ్యతతో పాటూ రికార్డులను పరిశీలించారు.

## నిరుపేద విద్యార్థులకు ఆర్టీసి బస్సు పాసులు పంపిణీ



**కావలి, అక్టోబరు 15 ప్రభాతవార్త** కావలి ఆర్టీసి డిపో పరిధిలోని కావలి, అల్లూరు మండలాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు శనివారం బస్సు పాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహ కారంతో ఎయంసి మాజీ డైరెక్టర్ కాటా శ్రీనివాసులురెడ్డి దాతృత్వంతో నిరుపేద విద్యార్థులకు బస్సు పాసులు అందజేశామన్నారు. ఈ పాస్‌తో ఈ విద్యా సంవత్సరమంతా ఉచితంగా బస్సులో ప్రయాణించవచ్చునని ఆయన తెలిపారు. కావలి ఆర్టీసి ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ కె.వి.ఆర్.బాబు, ట్రాఫిక్ సూపరిం టెండెంట్ యం.రామకృష్ణ, డిసి ఇసకా బ్రహ్మారెడ్డి, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ దాకారపు రవిప్రకాష్, బస్సు పాస్ ఇన్‌చార్జ్ ఎస్.కె.మస్తాన్, ఆర్.వి.రాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేతులు పరిశుభ్రతతో ఆరోగ్యబద్రత



**కొండాపురం,అక్టోబర్15,ప్రభాతవార్తః** ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవ సందర్భంగా శనివారం కొండాపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్‌రహీమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనం చేతులు పరిశుభ్రంగా వుంచుకోవడం ద్వారా అనేక వ్యాధుల రాకుండాకాపాడుకోవచ్చన్నారు. చేతులు పరిశుభ్రతకు కలసి పనిచేద్దా అనే నినాదంతో ఈఏడాది ప్రపంచ చేతుల శుభ్రత దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. కరోనా సమయంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యాత కల్పించిన విషయం గుర్తుచేశారు. భోజనం చేసేముందు కాలకృత్యాలు తీర్చుకున్న అనంతరం చేతులను సోపుతో శుబ్రంచేసుకోవాలన్నరు. అనంతరం గణిత ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి చేతులు ఎలా పరిశుబ్రం చేసుకోవాలి అన్న విషయం ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. అనంతరం విద్యార్దులకు వ్యాసరచన వృకృత్వ పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణువర్దన్, శ్రీలలిత, పద్మనాభరావు తదితర ఉపాద్యాయులు విద్యార్దులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతుడు అబ్దుల్‌కలామ్



**వరికుంటపాడు,అక్టోబర్15,ప్రభాతవార్తః** దేశం గర్వించదగిన గొప్ప వ్యక్తుల్లో మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్‌కలామ్ ఆదర్శవంతుడని తిమ్మారెడ్డిపల్లి ఉన్నతపాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు జి.ఇ సుబ్బయ్య అన్నారు. శనివారం ఎ.పి.జె అబ్దుల్‌కలామ్ జయంతి సందర్భంగా ఆమహనీయు నిస్మ రించుకుంటూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశానికి ఎనలేని సేవలుచేశారని రక్షణ రంగా నికి చూపిన తెగువ మనందరికి ఎంతో గర్వదాయకమని కొనియాడారు. విద్యార్దులు ఆమహనీయుని ఆదర్శ వంతంగా తీసుకో వాలని సూసించారు. ఉపాద్యాయులు డి.వెంకటేశ్వరరావు విద్యార్దినీ విద్యా ర్దులు పాల్గొన్నారు.

## ఉద్యమనేతల్ని గెలిపించండి




**వరికుంటపాడు,అక్టోబర్15,ప్రభాతవార్తః** ఉపాద్యాయ,ఉద్యోగ,నిరుద్యోగుల సమస్యలపై పోరాడిన వ్యక్తులను త్వరలో జరుగనున్న ఎం.ఎల్.సి ఎన్నికల్లో గెలిపించాలని యుటిఎఫ్ జిల్లా ప్రతినిది ఆర్.నాగార్జున అన్నారు. శనివారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లి ఉన్నతపాఠశాలనుండు ఉపాద్యాయులకు ఫామ్18,19 అందజేసిఓట్లు చేర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పురాయలశీమ ఉపాద్యాయ ఎం.ఎల్.సి అభ్యర్దిగా పి.బాబురెడ్డి,గ్రాడ్యుయేట్ అభ్యర్దిగా మీగడ వెంకటేశ్వరరెడ్డి పోటీ చేస్తున్నారని వారు ఉద్యమనాయకులు కావున ప్రతి వక్కరు వారి గెలుపుకు కృషిచేయాలన్నారు. ఉపాద్యాయులు కూడా తమ వంతు భాధ్యతగా గ్రామంలో వున్న గ్రాడ్యుయోట్‌లను గుర్తించి ఓటర్లగా నమోదు చేసేందుకు కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో యు.టి.ఎఫ్ మండల గౌరవాధ్యక్షుడు టి.వెంకటే శ్వర్లు,నేతలు వెంకటసుబ్బయ్య,డి.వెంకటేశ్వర్లు,చంద్రమౌళి, రమణ,లాజర్,తది తరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయిన పీఆర్ ఇంజనీర్లు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 15 ప్రభాతవార్త** న్యాయమైన డిమాండ్ల సాధనకై ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంఘ సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా పంచాయితీరాజ్ ఇంజనీర్లు మూడవ రోజైన శనివారం కూడా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. నెల్లూరులోని పంచాయితీరాజ్ ఎస్‌ఈ కార్యాలయం..ఈఈ కార్యాలయంలోనూ ఇంజనీర్లు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావడం గమనార్హం. జిల్లా పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రతినిధులు జేఏసీ సెక్రటరీ జనరల్ మున్వర్, వైస్‌చైర్మన్ బాబూరావు, జేఏసీ నాయకులు జీసీవెంకయ్య, ఎస్‌కెరఫీలు ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయమన డిమాండ్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంఘ సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 13 నుండి 15 వరకు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు కావడం జరిగిందన్న వారు 17 నుండి 19వ తేదీ వరకు బోజన విరామ సమయంలో ఎస్‌ఈ, ఈఈ, డివిజన్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టడం, 20వ తేదీ విజయవాడలోని పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ చీఫ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం, 24వ తేదీ నుండి సహాయ నిరాకరణ చేయడం జరుగుతుందన్నారు. 1.10.208-31.05.19 మధ్యకాలంలో జరిగిన ఉపాధిహామీపథకం పనులు, ఎస్‌డీఎఫ్ పనులకు సంబందించి పంచాయితీరాజ్ ఇంజనీర్లపై ఎటువంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోకూడదని, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల (రైతుభరోసాకేంద్రాలు, సచివాలయాలు, డిజిటల్‌లైబ్రరీలు) నిర్మాణాలకు సకాలంలో సిమెంట్, స్టీల్ తదితరాలు సరఫరా కాకపోవడం, చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడం కారణంగా నిర్దేశించిన గడువులో ఆయా భవనాల నిర్మాణం పూర్తికానందుకు పంచాయితీరాజ్ ఇంజనీర్లకు బాధ్యులను చేయవద్దని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే ఎటువంటి విచారణ, తగిన కారణాలు లేకుండా పంచాయితీరాజ్ ఇంజనీర్లపై చర్యలు తీసుకోవద్దని...ఖాళీగా వున్న ఏఈ-ఏఈఈ పోస్టులను తక్షణమే భర్తీచేయాలని...ప్రభుత్వ పనులకు సరఫరా చేస్తున్న సిమెంట్ నిల్వచేసుకొనే గోడవున్లు లేనందున ఆ పద్ధతిని రద్దుచేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇక శాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, డేటా ఎంట్రీఆపరేటర్లకు, సాంకేతిక సహాయకులకు ప్రతినెలా సక్రమంగా వేతనాలు చెల్లించాలని..డీఈఈలకు ఆరు నెలలుగా చెల్లించాల్సిన వాహనాల అద్దెలను చెల్లించాలని..ఏఈ- ఏఈ ఈలకు ఏడాదిగా చెల్లించాల్సిన ఫిక్స్‌డ్ టీఏను చెల్లించాలని..కొత్తగా ఏర్పాటైన జిల్లాలకు ఎస్‌ఈ, ఈఈ పోస్టులను మంజూరు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. న్యాయమైన ఈ డిమాండ్ల సాధనకు పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంఘ సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకుజరిగే నిరసన కార్యక్రమాలకు జిల్లాలోని పంచాయితీరాజ్ ఇంజనీర్లు విజయవంతం చేయాలని వారు కోరారు.

## జగనన్న గోరుముద్ద పథకం భేష్



**కోవూరు,అక్టోబం15 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న గోరు ముద్ద పథకం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా పరిషత్ సీఈవో బి. చిరంజీవి తెలిపారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం ఆయన మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలోని ఏజెన్సీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మెనూను సక్రమంగా అమలు చేయడం పట్ల ఏజెన్సీ నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం ఆయన పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, ఫిజికల్ డైరెక్టర్ దేవిక, పీఈటీ వెంకట సుబ్బమ్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## విధి నిర్వహణలో అంకితభావం తప్పనిసరి



**కోవూరు,అక్టోబర్15 ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు చేపట్టినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. గుమ్మలదిబ్బ హెల్త్ క్లినిక్‌లో శనివారం ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య స్వయంగా బీపీ పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్లినిక్‌లో ఎన్ని రకాల సేవలు ఉన్నాయి. రోజూ ఎంతమంది రోగులు వస్తున్నారు రోగుల కొరకు ప్రత్యేకంగా ఒక రిజిస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా బీపీ, షుగర్ పేషెంట్లకు సంబంధించి మూడు నెలల పాటు సరిపడా మందులను ఆ రోగులకు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ క్లినిక్ ఏర్పాటు చేసిన లక్ష్యం నెరవేరాలంటే ప్రజలకు సకాలంలో మెరుగైన సేలు అందించినప్పుడే సాధ్యమవుతుందన్నారు.

## ర్యాలీ విజయవంతంతో దేశంలో బలోపేతం



**కోవూరు, అక్టోబం15 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గానికి సంబంధించి టీడీపీ ఇన్‌చార్జ్‌గా పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుమారుడు పోలంరెడ్డి దినేష్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీ , పలు కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీలో ఉత్సాహం నింపాయి. పలు ప్రాంతాల్లో ప్రజలు హారతులివ్వడం, గుమ్మడికాయలతో దిష్టి తీయడం వంటి కార్యక్రమాల వలన పార్టీ క్యాడర్‌లో ఎనలేని జోష్ బయలుదేరింది. ఇదే ఉత్సాహాన్ని రానున్న ఎన్నికల వరకు తీసుకెళ్లేలా కృషి చేయాలని నాయకులు పిలుపునివ్వడం కూడా కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది. నియోజకవర్గంలో తెలుగేశం పార్టీకి పూర్వవైభవం తేవాలని నాయకులు పేర్కొనడం ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని నింపింది.

## లోతట్టు ప్రాతాలు అప్రమత్తంగా ఉండాలి



**నెల్లూరురూరల్,అక్టోబరు15 ప్రభాతవార్త** నగరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీమంత్రి, సిటి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. శనివారం నగరంలోని వెంకటేశ్వరపురం తదితర ప్రాంతాల్లో కమిషనర్ హరితతో కలసి ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోమశిలకు నీటిని విడుదల చేస్తోన్న కారణంగా వరద తాకిడి ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు నిరంతర సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్లు, అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెప్మా కార్యాలయంలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం



**నెల్లూరుటౌన్,అక్టోబరు 15 ప్రభాతవార్త** ప్రపంచ చేతులు పరిశుభ్రత దినోత్సవం సంధర్భంగా జిల్లా కేంద్రమైన నెల్లూరులోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో సిబ్బందికి ఆహారం తీసుకునే ముందు తర్వాత చేతులను ఎలా శుభ్రపరచుకోవాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్ర ఆద్వర్యంలో ఎస్.ఎల్.ఎఫ్ అధ్యక్షులకు,ఆర్‌పిలకు,పొదుపు గ్రూప్ సభ్యులకు,టిఎల్ఎఫ్ అధ్యక్షులకు,మెప్మా సిబ్బందికి అందరికీ తినే ముందు,తిన్న తరువాత,మూత్ర,మల విసర్జన తరువాత చేతులను 7విధాలుగా ఉపయోగించి 20సెంకడ్ల పాటు చేతులను శుభ్రపరచుకోవడం వల్ల అనారోగ్య భారిన పడకుండా కాపాడుకోవచ్చునని ప్రాజెక్టు డైరెక్టర్ అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో గిరిజనులకు కూడా అవగాహన కల్పించి వారికి డేటాల్ సబ్బులు,నైల్ కటర్స్‌లను ప్రాజెక్టు డైరెక్టర్ పంపిణీ చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో హెచ్.ఎన్.హర్షిత,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## మూలాపేట శివాలయం హుండీ ఆదాయం రూ.6,65,715



**నెల్లూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త-హరనాధపురం** నగరంలోని స్దానిక మూలాపేటలో వెలసియున్న శ్రీభువనేశ్వరి సమేత మూలస్తానేశ్వర స్వామి ఆలయం హుండీ లెక్కింపు కార్యక్రమం శనివారం జరిగింది. దేవాదాయ పర్యవేక్షణాదికారి జి.రామకృష్ణ, దేవస్దానం చైర్మన్ లోకిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది, భక్తుల సమక్షంలో హుండీలను లెక్కించారు. ఈఏడాది జూన్ నెల 18వ తేదినుడి ఈనెల 15వరకు స్వామి, అమ్మవార్ల హుండీ ఆదాయం రూ.665715లు వచ్చిందని కార్యనిర్వహణాదికారి ఆరంబాకం వేణుగోపాల్ తెలిపారు. ఈ మెత్తాన్ని బ్యాంకులో జమచేసినట్టు ఆయన తెలిపారు.




## జెబి కృషి ఫలితమే వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు



**కావలి, అక్టోబరు 15 ప్రభాతవార్త** కావలి జవహార్ భారతి విద్యాసంస్థలు ఎంతో మంది పేద,బడుగు, బలహీన విద్యార్థుల్ని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దిన కృషి ఫలితమే వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకోగలిగామని జవహర్ భారతి కళాశాల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అవార్డు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం జవహర్ భారతి కళాశాలలో సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా జవహర్ భారతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వినయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. తమ విద్యాసంస్థలలో ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించి ఉన్నత శిఖరాల్ని అధిరోహించేలా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఎంతో మంది అత్యున్నత స్థానాలలో వున్నారన్నారు. కళాశాల కరస్పాండెంట్ వెనుంబాకం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జవహర్ భారతి కళాశాల ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించిందన్నారు. నేడు దేశ వ్యాప్తంగా జవహర్ భారతి విద్యాసంస్థల ఖ్యాతి మారుమోగుతుందన్నారు. ఎంతోమంది ఐఎఎస్, ఐపిఎస్, ఐఆర్ఎస్, ప్రజాప్రతినిధులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశభవితను మార్చే కీలకమైన స్థానాలలో వుండటం జవహర్ భారతి గొప్పతనమన్నారు. ఈ విద్యాసంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యనందించిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకోవడం ఆయన కృషి ఫలితమేనన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ భారతి కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యనాయుడు, సెల్ఫ్‌ఫైనాన్స్ డైరెక్టర్ ఆర్.మాల్యాద్రి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ అందజేశారు.

## రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య కలెక్షన్ సెంటర్‌కు భూమిపూజ



**మర్రిపాడు, అక్టోబర్15, ప్రభాతవార్త:** ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి మండలకేంద్రమైన మర్రిపాడులో శనివారం రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య కలెక్షన్ సెంటర్ భవనానికి భూమిపూజ చేశారు. 15లక్షల రూపాయలతో రైతులకు ఎంతో సౌలభ్యంగా ఉండేలా కలెక్షన్ సెంటర్ భవనాన్ని ఏర్పాటు చేయడం పట్ల స్థానిక నాయకులు, రైతులు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తొలుత ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని ఘనంగా శాలువాలతో సత్కరించి పూలమాలలతో సన్మానించారు. వేదమంత్రోచ్చరణలతో భూమిపూజ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు.

## డాక్టర్ కిషోర్స్‌రత్నంలో ఆంగ్లభాష నైపుణ్యంపై ప్రత్యేకశిక్షణ



**నెల్లూ్లరు,అక్టోబరు15 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక డాక్టర్ కిషోర్స్ రత్నం రేస్ ఇంటర్నేషనల్ పాఠశాలలోని 5వ తరగతి విద్యార్థులు ఆంగ్లభాష, సంభాషణ, నైపుణ్యతలపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ కృష్ణకిషోర్ ముఖ్యఅతిధిగా పాల్గొని విద్యార్థులతో ప్రత్యక్షంగా సంభాషించి మెలకువలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏదైనా అంశంలో ఏవిధంగా మాట్లాడాలి,ఎలా వారి భావాలను వ్యక్త పరచాలి అనే అంశంపైనే వారి భవిష్యత్ ఆధారపడి ఉంటుందన్నారు. ప్రపంచ దేశాల్లో ఆంగ్లభాసకు అదిక డిమాండ్ ఉందన్నారు. మాతృభాషపై పట్టు ఎంత అవసరమో అలాగే ఆంగ్లబాషపై కూడా పట్టు సాదిస్తే ఉపాది అవకాశాల సాధన మెరుగుపడుతుందన్నారు. తమ విద్యార్థులకు అన్నీ విధాలుగా ఉత్తములుగా తీర్చి దిద్దేందుకు అన్నీ చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేవారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన నివృతి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జాస్మిన్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మనచేతులలోనే మన ఆరోగ్యం



**సంగం అక్టోబర్ 15 ప్రభాతవార్త** సంగం ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలో వరల్డ్ హ్యాండ్‌వాష్‌డేని నిర్వహించారు. ఈ సందర్భంగా డా క్టర్ ప్రతిమ మాట్లాడుతు చేతులు శుభ్రం చేసుకోవడం అనేది 7 స్టెప్స్ లో ఉంటుందని తెలిపారు .భోజ నా నికి ముందు,భోజనం తరువాత ,బాత్‌రూంకి వెళ్లినప్పుడు,ట్రావిలింగ్ చేసే సమయంలో, పిల్లలు మట్టిలో ఆడుకున్న తరువాత తరచు చేతులు శుభ్రం చేసుకుంటే ఎంతో ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలిపారు.ప్రతి ఒక్కరు చేతులు శుభ్రం చేసుకునే కార్యక్రమాన్ని నిరంతరం చేయాలని ఆమె సూచించారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ గోపి, వైసిపి మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి,కంఠాబత్తిన రఘునాదరెడ్డి, ఇఒపిఆర్‌డి అప్పాజి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయిదర్బార్‌లో వైభవంగా చావడి ఉత్సవం



**నెల్లూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త- హరనాధపురం** బాలాజీనగర్, పద్మావతిన గర్ లోవెలసియున్న శ్రీసాయి బాబా(అద్దాల సా యిబాబా) మందిరంలో శనివారం చా వడి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో సాయి భక్తులు పాల్గొని బాబాకు హారతులు, నైవేద్యాలు సమర్పి ంచి తమ మొ క్కులు తీర్చుకున్నారు. బాబాకు ప్రత్యేక పూ జలు నిర్వహించిన అనంతరం బాబా చిత్రప టాన్ని, సాయి పాదుకలను పల్లకిలో ఊరే గించారు. మం దిరంలోని శ్రీసాయిమాత నిత్యఅన్నప్ర సా దాలయం ద్వారకామాయిలో 41 రోజుల పాటు నియ మ నిష్టలతో మండల దీక్షలు చేపట్టిన సాయి భక్తులు దీక్షలు పూర్తయి షిరిడీ యాత్రలో పాల్గొంటున సంద ర్భాన్ని పురస్కరించుకుని నెల్లూరు నగరంలో మందిర నిర్వాహకులు చావడి ఉత్సవాలను నిర్వహించారు. శ్రీసాయిదర్బార్ భక్తబృందం, మండల దీక్షలు చేపట్టిన భక్తులు పెద్దసంఖ్యలో చావడి ఉత్స వంలో పాల్గొ న్నారు. కోలాట నృత్యాలు, పండరీ భజనలు, సాయినామ సంకీర్తలనతో ఆప్రాంతం మారుమ్రోగింది. సాక్షాత్తు షిరిడీలో చావడి ఉత్సవాలను తలపించే విధంగా ఉండడం విశేషం. రేపు సాయి దీక్ష తీసుకున్న భక్తులు షిరిడీకి పయనమవుతున్నట్టు సాయిదర్బార్ నిర్వా హకులు మధుసాయి తెలిపారు.

## పేదరికాన్ని జయించడమే జగనన్న లక్ష్యం



**మర్రిపాడు,అక్టోబర్15,ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదరికాన్ని జయించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మర్రిపాడులో 3వ విడత వైఎస్ఆర్ చేయూత పథకాన్ని వైఎస్ఆర్ క్రాంతిపథం ఆధ్వర్యంలో ఆయన లాంచనంగా ప్రారంభించారు .ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా పొదుపు మహిళలు ఘనంగా పూలమాలలతో సత్కరించి ప్రత్యేకదీపాలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా దివంగత మహానేత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి , దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళా సమాఖ్య , ప్రజా ప్రతినిధులు , నాయకులతో కలసి పాలాభిషేకం నిర్వహించారు. పేదరికంలో ఉన్న పిల్లలు పాఠశాలలో విద్యనభ్యసించి ఉజ్వల భవిష్యత్తు ద్వారా పేదరికాన్ని నిర్మూలించాలనే సంకల్పం చారన్నారు. 45సంవత్సరాలు నిండిన మహిళలకు చేయూతనందించి వారి కుటుంబాల్లో ఆర్థికభరోసా కల్పిస్తున్నారన్నారు. 60సంవత్రాలు నిండిన పేదలకు అవినీతికి తావు లేకుండా వాలంటీర్ వ్యవస్థను పెట్టి ప్రతినెల 1వ తేదీ పించను అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రిదే అన్నారు. ముఖ్యమంత్రి పోరాటం రాష్ట్రంలో పేదరికంపైనే అని ఆయన చేస్తున్న ఒంటరి పోరాటానికి కొందరు పనికట్టుకొని బురద చల్లుతున్నారన్నారు. వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా ఆత్మకూరు నియోజకవర్గానికి 70కోట్లు మంజూరు కాగా జిల్లాలో 600కోట్లు, రాష్ట్రంలో 1500కోట్లు మంజూరు చేసి పేద మహిళా పక్షపాతిగా ముఖ్యమంత్రిగా వైఎస్జగన్మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. ప్రజలు పేదరికంలో ఉండాలని తద్వారా వారి కనుసన్నల్లోనే ఉంటారని కొందరి ఆలోచనలన్నారు. అందుకోసం లేనిపోని మాటలు మాట్లాడుతున్నారన్నారు. ప్రస్తుతం పాఠశాలలకు వెళుతున్న పిల్లలు బాగా చదివి వృద్ధి చెందాలంటే మరో 15ఏళ్ళు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అండగా ఉండాలన్నారు. అందుకోసం వైసిపి మరింత బలోపేతం అయ్యేలా ప్రజలు ఓటు రూపంలో దీవించాలన్నారు. మర్రిపాడు మండలానికి సంబంధించి 3వ విడత వైఎస్ఆర్ చేయూత పథకం 945మందికి 3,64,69,000రూపాయల చెక్కును నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి మహిళలకు అందజేశారు. మండలాధ్యక్షురాలు గంగినేని లక్ష్మీదేవి, మండల వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ గంగినేని శ్రీనివాసులునాయుడు,వైఎస్ఆర్‌సిపి నాయకులు, ఐకెపి రీజనల్ కోఆర్డినేటర్ శేషారెడ్డి, ఎపిఎం బుజ్జమ్మ, ఎంపిడిఓ నాగమణి, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## బి ఫార్మసీ విద్యార్థుల గొంతు నొక్కిన వైకాపా




**నెల్లూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త-వైద్యం** విద్యా దీవెనల నిధులను మిగుల్చుకునేందుకు డీటెండ్ పేరుతో వైసీపీ ప్రభుత్వం బి ఫార్మసీ విద్యార్థుల గొంతు కోసిందని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్.అమ్మల్లా ఆరోపించారు. శనివారం నగరంలోని విఆర్సీ కూడలిలో టీఎన్ఎస్ఎఫ్, అఖిల భారత విద్యార్థి పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో జెఎన్టీయూ అనంతపురం యూనివర్శిటీ పరిధిలోని బి ఫార్మసీ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆ టీఎన్ఎస్ఎఫ్, ఏబివిపి నాయకులు మాట్లాడుతూ సమాచారం లేకుండా జెన్‌టియు పరిధిలో దాదాపు 2700 మంది బి ఫార్మసీ విద్యార్థులను తదుపరి విద్యా సంవత్సరానికి పంపకుండా డీటెండ్ చేయడం దారుణమన్నారు. కరోనా విజృంభణ సమయంలో బీ ఫార్మసీ తొలి, ద్వితీయ ఏడాదిలు చదివి, నాణ్యమైన విద్యకు దూరమై పరీక్షా ఫలితాలలో వెనుకపడిన విద్యార్థులకు తదుపరి విద్యా సంవత్సరంలో కొనసాగేలా మినహాయింపు ఇవ్వాలని కోరారు. నూతనంగా ఆ విద్యలో చేరే విద్యార్థులకు కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనల పట్ల అవగాహన కల్పించి తదనంతరం చర్యలు తీసుకోవాలన్నారు. అనంతపురం జెఎన్‌టియు యూనివర్శిటీ ఆదేశించిన నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలన్నారు. 2019 నుంచి ఈ నిబంధనలు అమలులో ఉన్నాయని చెపుతున్న అనంతపురం జెఎన్టీయు 4ఏళ్లుగా నిద్రపోతోందని వారు ప్రశ్నించారు. ఒక్క సబ్జెక్ట్ ఫెయిల్ అయినా తదుపరి విద్యా సంవత్సరానికి పంపమని, ఒక విద్యా సంవత్సరం పూర్తిగా ఆగిపోతుందని, విద్యా దీవెన వర్తించదని చెప్పడం, కళాశాలల యాజమాన్యాలు తీరిగ్గా ఇప్పుడు చెపుతారాని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా బీ ఫార్మసీ కోర్సులు అందిస్తున్న అనేక యూనివర్శిటీలలో బ్యాక్‌లాగ్‌ల పేరిట విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేవని, ఒక్క అనంతపురం యూనివర్శిటీ ఎందుకు ఉత్సాహం చూపిస్తోందో అర్థం కావడం లేదన్నారు. బీ ఫార్మసీ విద్యార్థులను రోడ్డుపాలు చేసే నిర్ణయాలను అనంతపురం జెఎన్టీయు వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ముట్టడికి వెనుకాడబోమని వారు హెచ్చరించారు.

## మాలకొండ ఆదాయం రూ.6.5లక్షలు



**వలేటివారిపాలెం అక్టోబరు 15, ప్రభాతవార్త** మండలంలోని మాల కొండ నందలి శ్రీ మాల్యాద్రి లక్ష్మీనంసింహస్వామివారిని శని వారం పలువురు భక్తులు దర్శించుకున్నారు.తద్వారా స్వామివారికి రూ.6,52, 2 71ల మేర ఆదాయం సమకూరింది .ఆలయ ప్రధాన అర్చకులు గౌరీశంక ర్,నరసింహాచా ర్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సంద ర్శనతో స్వామివారికి అష్టోత్తరపూజల వలన రూ. 5,600లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ. 19,800లు, వివాహాల నిర్వహణ వలన రూ.4,000 లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ. 37,100,వాహనపూజల వలన రూ.2,120లు, ప్రత్యేకదర్శనం రూ.1,58,500లు, స్దలపురాణం పుస్తక ముల అమ్మకం వలన రూ.410లు,రూముల అద్దెలు రూ. 26,750లు,కవర్లు అమ్మకం వలన రూ.6, 900లు,అన్నదానం నిమిత్తం రూ.2,12,850లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,52,025లు విరాళాలు 26,216లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించినట్లు ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు తెలిపారు.